‘సోషల్’ బానిసలుగా విద్యార్థులు

ముదిరిపోయిన సెల్‌ఫోన్ వ్యసనం

82% మంది సోషల్ మీడియాకే అంకితం • 34% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్లు

విద్యకు వినియోగించేవారు తక్కువే • ఏఎస్ఈఆర్ నివేదికలో చేదు నిజాలు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వ్యసనం ముదిరిపోయింది. వారిలో చాలా మంది సోషల్ మీడియా మోజులో చిక్కుకుపోయారు. 14-16 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఏకంగా 82% మంది తమ స్మార్ట్‌ఫోన్లను సోషల్ మీడియా కోసమే ఉపయోగిస్తున్నారు. వయసులవారీగా చూస్తే.. 14 ఏండ్ల వయస్సుల్లో 79% మంది, 15 ఏండ్ల వయస్కుల్లో 82.2% మంది, 16 ఏండ్ల వయస్కుల్లో 82.5% మంది సోషల్ మీడియాలో మునిగిపోతున్నట్టు వార్షిక విద్యాస్థాయి నివేదిక (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు) వెల్లడించింది. 14-16 ఏండ్ల వయస్కులు విద్యకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్లను అంతంత మాత్రంగానే ఉపయోగిస్తున్నట్టు ఈ నివేదిక తేల్చింది.

బాలురే స్మార్ట్

- బాలికలతో పోల్చితే బాలురే అధికంగా స్మార్ట్‌ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నట్టు ఏఎస్ఈఆర్ వెల్లడించింది.
- రాష్ట్రంలోని 96% మంది విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. 97% మంది బాలురు, 94%మంది బాలికల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నట్టు తేలింది.
- సామాజిక మాధ్యమాల నుంచి రక్షణ పొందే విషయమై విద్యార్థులకు అవగాహన బాగానే ఉన్నది. ఖాతాను బ్లాక్ చేయడంపై 67.2% మంది, పాస్‌వర్డ్ మార్చడం 62% మంది, ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచుకోవడంపై 60.8% మంది విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నారు.
- చదువు కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్న విద్యార్థులు 61.1% మందే. బాలురలో 60.7%, బాలికల్లో 61.5% మంది చదువుల కోసం స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నారు.
- విద్యార్థుల్లో 34.3% మందికి సొంత స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. బాలురలో 39% మంది, బాలికల్లో 29% మంది సొంత స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- వయసులవారీగా చూస్తే.. 16 వయస్కుల్లో 46.3%, 15 ఏండ్ల వయస్కుల్లో 29%, 14 ఏండ్ల వయస్కుల్లో 31.11% మంది స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- విద్యార్థుల్లో 88.6% మంది యాట్యూబ్‌లో వీడియోలను వీక్షించేందుకు, 89% మంది అలారమ్ కోసం, 84.4% మంది సమాచార సేకరణ కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్నట్టు చెప్పారు.

‘కగార్’ను తక్షణమే నిలిపివేయాలి

- ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- న్యాయస్థానాలు సుమోటోగా విచారణ చేయాలి
- ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే
- కగార్‌పై నిర్వహించిన సదస్సులో మేధావులు, వక్తలు

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న మీడియా అకాడమీ వైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కూనంనేని, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్ సీపీఐ నాయకురాలు పశ్యపద్మ తదితరులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంతంలో కొనసాగిస్తున్న ‘ఆపరేషన్ కగార్’ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్ష నాయకులతోపాటు పలువురు మేధావులు డిమాండ్ చేశారు. అక్కడ జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ‘నక్సల్స్ పట్ల కేంద్రప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం.. ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం’ అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్, వామపక్షాల నాయకులు డీజీ నరసింహారావు, చలపతిరావు, మురహరి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయని.. మాట్లాడినా, ప్రశ్నించినా అణచివేస్తున్నారని, నిర్బంధ వాతావరణం నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. బస్తర్ ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తామని, అడ్డొస్తే చెట్లతోపాటు మనుషులను కూడా తొలగిస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం మాట్లాడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజ్యం చట్టబద్ధమైన హద్దులు దాటి బలప్రయోగ శక్తి వంద రెట్లు పెరిగిందని తెలిపారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మావోయిస్టుల తరపున గొంతును వినిపిస్తామని స్పష్టం చేశారు. నక్సల్స్ పేరుతో ప్రజలను, ప్రశ్నించే వారిని చంపితే ఉరుకోబోమని హెచ్చరించారు. మావోయిస్టులు ప్రజల కోసం అడవిలో పనిచేస్తుంటే.. అమిత్ షా మాత్రం పెట్టుబడిదారుల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజలనే చంపిస్తున్నారని ఆరోపించారు. 2026 మార్చి నాటికి దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విప్లవ కళాకారులు, సమాజాన్ని ప్రశ్నించే ప్రతిఒక్కరూ కమ్యూనిస్టులేనని శ్రీశ్రీ, దాశరథి లాంటివారు చెప్పారని గుర్తుచేశారు.

నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే హత్య

సూర్యాపేట, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేటలో కలకలం రేపిన కులోన్మాద హత్యలో విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే మనుమండ్లు ప్రేమ పెండ్లి చేసుకున్న సోదరి భర్త కృష్ణను అతి కిరాతకంగా హత్య చేసినట్టు తేలింది. ఆ తరువాత కారులో శవాన్ని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి చూపించి ఆమె కండ్లల్లో ఆనందం చూసినట్టు నిందితులు చెప్పడం విస్మయానికి గురిచేస్తున్నది. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్ల కొండ కృష్ణ(32) అదే పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన భార్గవి ప్రేమించుకున్నారు. కృష్ణది ఎస్సీ సామాజిక వర్గం కాగా, భార్గవి బీసీ. వీరి పెండ్లికి భార్గవి కుటుంబం ఒప్పుకోలేదు. ఆరు నెలల క్రితం వీరిద్దరు పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. దీంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణపై పగ పెంచుకున్నారు. ప్రధానంగా భార్గవి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ తన మనుమరాలు వద్దన్నా పెండ్లి చేసుకోవడంతో తరచూ మనుమండ్లను ఎగతాళి చేస్తూ మాట్లాడేది. వాడిని చంపితేనే మీరు సరైన మగాళ్లురా అంటూ వారిని ఉసి గొలిపేది. దీంతో భార్గవి సోదరులు కోట్ల నవీన్, వంశీ మరింత పగ పెంచుకొని కృష్ణను అంతమొందించాలని పథకం పన్నారు. స్నేహితుడైన బైరు మహేశ్ సహాయం తీసుకున్నారు. ఈ నెల 26న సాయంత్రం కృష్ణ తన స్కూటీపై మహేశ్ ఇంటికి రాగా ఇద్దరు కలిసి పిల్లలమర్రి శివారుకు వెళ్లి మందు తాగారు. మహేశ్ మద్యం తాగగా.. కృష్ణ కూల్‌డ్రింక్ మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది. కొద్దిసేపటి తరువాత మహేశ్ పక్కకు వెళ్లి నవీన్, వంశీకి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఇంటికి వెళ్దామని కృష్ణ స్కూటీ తీస్తుండగా మహేశ్ వెనుక కూర్చొని కృష్ణ గొంతుకు అడ్డంగా చేయి వేసి గట్టిగా నొక్కుతుండగా నవీన్, వంశీ పరుగెత్తుకొని వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేశారు. హత్యానంతరం నవీన్ తన కారు డిక్కీలో కృష్ణ శవాన్ని ఉంచాడు. పాత సూర్యాపేటలో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌లో ఉన్న వాళ్ల నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి శవాన్ని చూపించారు.

మంచినీటి బావిలో వేడినీళ్లు

దండేపల్లి, జనవరి 29 : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదాపూర్‌లో ఆవునూరి మధుకర్‌కు సంబంధించిన మంచినీటి బావిలో నీళ్లు పొగలు కక్కుతున్నాయి. చుట్టుపక్కల బావులలో చల్లగా ఉంటున్నప్పటికీ ఈ బావిలో వేడి నీళ్లు రావడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐదారు రోజులుగా ఇలాగే రావడంతో బావికి ఉన్న విద్యుత్ మోటర్‌తో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగించారు. అయినప్పటికీ పొగలు కక్కుతూ వేడినీరు వస్తున్నది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ అస్మితను వివరణ కోరగా ఆ నీటి శాంపిల్స్ మంచిర్యాల కార్యాలయానికి పంపినట్టు తెలిపారు.

12,500 లంచం తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై

వినాయక్‌నగర్, జనవరి 29: నిజామాబాద్ మండలం బోర్గాం(పీ) వద్ద ఉన్న కార్ బజార్ నిర్వాహకుడు స్వామి చిరంజీవి అనే వ్యక్తికి కారును విక్రయించాడు. చిరంజీవి లోన్ డబ్బులు చెల్లించకపోవడంతో మొదటి యజమాని రాజేశ్‌కు నోటీసులు వచ్చాయి. దీంతో అతడు లింగంపేట ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఎస్సై కార్‌బజార్ నిర్వాహకుడికి ఫోన్ చేసి కేసు నమోదుకాకుండా ఉండడానికి 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతడు 12,500 ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకొని, ఏసీబీని ఆశ్రయించారు. స్వామి ఎస్సైకి 12,500 ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సహోద్యోగి నుంచి 15 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి

ఉట్నూర్ రూరల్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉద్యానాయక్ తండా పశు వైద్యాధికారి రాథోడ్ రమేశ్ బుధవారం 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యానాయక్‌తండా పశువైద్య కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ జుగునాక మాధవ్‌రావు 6 నెలల క్రితం నార్నూర్‌కు బదిలీపై వెళ్లాడు. తనకు రావాల్సిన రెండు నెలల వేతనం మంజూరు చేయించాలని పశువైద్యాధికారికి విన్నవించగా లంచం డిమాండ్ చేశాడు. 15 వేలకు ఒప్పందం కుదిరింది. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రమేశ్ 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు.

తల్లిని చంపిన తనయుడి రిమాండ్

- మూడు నెలల క్రితం మరో మహిళను హతమార్చిన నిందితుడు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

పొతంగల్, జనవరి 29: మండలంలో తల్లిని చంపిన కుమారుడిని కేసు విచారణలో మరో హత్య కేసు వెలుగులోకి వచ్చింది. తల్లితోపాటు మరో మహిళను మూడు నెలల క్రితం చంపినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. తల్లి వద్ద ఉన్న డబ్బులు, వెండి ఆభరణాల కోసం రాములు హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడు రాములును పట్టుకొని విచారించారు. కేసు వివరాలను పోలీస్ స్టేషన్‌లో బుధవారం సీఐ కృష్ణ విలేకరులకు వెల్లడించారు. నిందితుడు రాములు తన తల్లి మంగ్లీబాయి(72)ని జల్లాపల్లి ఫారం శివారులో డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న నీటి కుంటలో ముంచి చంపి వెండి ఆభరణాలు తీసుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. మూడు నెలల క్రితం కోటగిరి మండలంలోని నాగేంద్రపూర్ గ్రామానికి చెందిన గైని మాదమ్మ (65)ను బీర్కూర్ మండలం బరంగేడ్గి శివారులో ఉన్న కాలువలో ముంచి చంపి వెండి, బంగారు ఆభరణాలు కాజేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన ఆభరణాలు, రూ.4,200 నగదును స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై సందీప్, పోలీసులు పాల్గొన్నారు.

ఎత్తొండ పీఏసీఎస్‌లో రూ.8.90 కోట్ల అవినీతి

- సహకార సంఘం పాలకవర్గానికి నోటీసులు
- సీఈవోపాటు ఐదుగురు సిబ్బంది సస్పెన్షన్

కోటగిరి, జనవరి29: మండలంలోని ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో పాటు రూ.8.90 కోట్ల అక్రమాలు జరగడంతో సీఈవోతోపాటు ఐదుగురు సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు డీసీవో శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎత్తొండ వ్యవసాయ సహకార సంఘంలో రూ.8.90 కోట్ల నష్టం జరిగినట్లు విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అక్రమాలు జరగడంతో పాలకవర్గాన్ని ఎందుకు రద్దు చేయడకూడదనే అంశంపై నోటీసులు జారీ చేశామన్నారు. 15 రోజుల్లో పాలకవర్గంతో పాటు సిబ్బంది సంజాయిషీ ఇవ్వాలని నోటీసులలో పేర్కొన్నారు.

స్కూల్ పనివేళలో ఉద్యోగ విరమణ వేడుకలు

- కలెక్టర్‌కు ఫిర్యాదు.. హాజరైనవారికి తాఖీదులు

కామారెడ్డి, జనవరి 29 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఒక ఉన్నత పాఠశాలలో పనివేళలో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమం వివాదాస్పదమైంది. 30 ఏండ్లపాటు విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు ఓ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పాఠశాల పని వేళలో ఈ కార్యక్రమం చేపట్టడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కు ఫిర్యాదు వెళ్లగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన వారందరికీ మెమోలు జారీ చేయాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఈవో రాజు కార్యక్రమంలో పాల్గొన్న వారికి మెమోలు జారీ చేయగా.. ఇదే కార్యక్రమానికి డీఈవో కూడా హాజరైనట్లు సమాచారం. ఆయనపై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

భార్యను హత్య చేసి చెరువులో పడేసిన భర్త

- నిందితుడిని ఆదుపులోకి తీసుకున్న పోలీసులు

రెంజల్, జనవరి 29 : భార్యపై అనుమానంతో ఆమె గొంతుపిసికిన భర్త ఎవరికీ అనుమానం రాకుండా చెరువులో పడేయగా శవమై తేలిన ఘటన మండలంలోని బోర్గాం గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం .. బోర్గాం గ్రామానికి చెందిన చిరడి పోతన్న భార్య స్వర్ణలత(36)ను అనుమానంతో మంగళవారం ఇంట్లోనే గొంతుపిసికి హత్య చేసి, విషయం బయటకు రాకుండా అదేరాత్రి గ్రామ చెరువులో పడేశాడు. స్వర్ణలత కుటుంబీకులు ఆమె అదృశ్యమైనట్లు బుధవారం రెంజల్ పోలీసులు ఫిర్యాదు చేశారు. భర్తనే స్వర్ణలతను హత్య చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు గ్రామ చెరువులో శవమై తేలిన మృతదేహాన్ని జాలర్ల సహాయంతో బయటికి తీయించారు. స్వర్ణలత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శవాన్ని పంచనామా నిర్వహించి, శవ పరీక్ష నిమిత్తం బోధన్ జిల్లా దవాఖానకు తరలించారు. పోతన్నను అదుపులోకి తీసుకున్న పోలీసు లు విచారణ చేపట్టారు. అక్రమ సంబంధం ఉన్నదన్న అనుమానంతోనే భార్య గొంతు పిసికి హత్యకు పాల్పడినట్లు నిజాన్ని ఒప్పుకోవడంతో నిందితుడు పోతన్నను రిమాండ్‌కు పంపుతామని బోధన్‌రూరల్ సీఐ విజయ్‌బాబు తెలిపారు.

స్వర్ణలత(ఫైల్)

రైళ్లలో పోలీసుల తనిఖీలు

ఆర్‌పీఎఫ్ పోలీసులు పట్టుకున్న నిషేధిత పదార్థాలు

- రూ.3లక్షల 91వేల విలువైన నల్లబెల్లం, పటిక స్వాధీనం

వినాయక్‌నగర్, జనవరి29: నిజామాబాద్ ఆర్‌పీఎఫ్ (రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్) ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పోలీస్ బృందం సభ్యులు రైలులో తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో నిలిచిన దేవగిరి, నాందేడ్-సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ కోచ్ సీట్ల కింద పెట్టి ఉంచిన అనుమానాస్పద సంచులను సోదా చేశారు. వాటిలో ఉన్న రూ.3లక్షల80 వేలు విలువ చేసే 950 కేజీల నిషేధిత నల్లబెల్లం , రూ.11,900 విలువ చేసే 170 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన పదార్థాలను గురువారం నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు.

ఇంటి ఎదుట కూర్చున్నందుకు గొడవ

ఒకరికి తీవ్రగాయాలు

వినాయక్‌నగర్, జనవరి29: నిజామాబాద్ నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి ఏరియాలో బుధవారం రాత్రి వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి కథనం మేరకు.. నగరంలోని బర్కాత్‌పుర ప్రాంతానికి చెందిన ఓ యువకుడి ఇంటి వద్ద తరుచూ కూర్చునే విషయంలో స్నేహితుల మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఆ విషయంలో మాట్లాడుకుందామని ఇరు వర్గాలకు చెందిన యువకులు స్థానిక మాలపల్లి ఏరియాలోని ఓ స్నూకర్ పార్లర్ వద్దకు వెళ్లారు. ఓ వర్గంలోని ఐదుగురు, మరో వర్గంలో నలుగురు యువకులు అక్కడికి వచ్చి మాట్లాడుకుంటుండగా మాటామాట పెరిగింది. ఈ క్రమంలో బర్కత్‌పురాకు చెందిన బసన్‌ఖాన్ అనే యువకుడిపై మరో వర్గం యువకులు దాడి చేయడంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

గాయపడిన యువకుడు

యువతి మృతికి కారణమైన నకిలీ వైద్యుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

వినాయక్‌నగర్, జనవరి29: ఓ యువతికి గర్భస్రావంతో పాటు ఆమె మృతికి కారకుడైన నకిలీ వైద్యుడితోపాటు యువతిని గర్భవతిని చేసిన మరో వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన గజ్జల హరికృష్ణాచారి (నకిలీ వైద్యుడు) లైసెన్స్ లేకుండా పీఎంపీ పేరుతో మెండోరా మండలం సావెల్ గ్రామంలో వైద్య వృత్తి నిర్వహిస్తున్నాడు. సావెల్ గ్రామానికి చెందిన నల్ల వివేక్ అనే యువకుడు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన యువతితో వివేక్‌కు సన్నిహిత సంబంధం ఉంది. దీంతో యువతి గర్భందాల్చింది. ఆమెకు గర్భస్రావం చేయాలని వివేక్ తనకు పరిచయస్తుడైన గజ్జల హరికృష్ణాచారిని సంప్రదించాడు. నకిలీ వైద్యుడు ఫోన్‌లో సూచించిన విధంగా ఆ యువతికి మాత్రలు వేశారు. ఈనెల 7న సదరు యువతి కడుపు నొప్పితో బాధపడడంతో ఆమె తల్లిదండ్రులు నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఆమెకు గర్భస్రావం అయిందని, పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు చెప్పారు. దీంతో 10వ తేదీన మెరుగైన వైద్యం కోసం యువతిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఆమె మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు నకిలీ వైద్యుడు హరికృష్ణాచారితోపాటు వివేక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ బృందం నిందితులైన హరికృష్ణాచారి, వివేక్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. కేసును చేధించిన సీఐ, ఎస్సై, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వినాయక్‌నగర్, జనవరి29: నిజామాబాద్ నగరంలోని గంజ్ మార్కెట్ ప్రాంతంలో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. సుమారు 55 నుంచి 60 ఏండ్ల మధ్య వయస్సు ఉంటుందని పేర్కొన్నారు. మృతుడు భిక్షటాన చేసుకునే వ్యక్తిగా కనిపించాడని పేర్కొన్నారు. సమాచారం తెలిస్తే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో లేదా 87126-59714 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

రుద్రూర్, జనవరి29: మండల కేంద్రంలోని చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు దాల్మల్క బాబయ్య(22) మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన దాల్మల్క బాబయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు దాల్మల్క బాబయ్యతో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఈ నెల 28న రాత్రి తండ్రి కొడుకులు నిద్రించారు. ఉదయం లేచి చూడగా తన కొడుకు కనిపించలేదు. చెరువు కట్ట వద్ద వెతకగా చేపలు పట్టే వల చుట్టుకొని చెరువులో మృత దేహం లభ్యమైంది. చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెంది ఉండవచ్చునని మృతుడి తండ్రి బాబయ్య ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

SUPER HIT... నేడే చూడండి

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM	Cinepolis బీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.20,11.00PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM	ఏపర్ణ సినిమాస్ - వల్లగండ్ల 1.35PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.55PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.35PM	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM	AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM	ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM	ఏపీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM	AMR ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
INOX పత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.00PM	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM	మీరజ్ సినిమాస్ - ఐడిఏల్ 4.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM	మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM	లక్ష్మీనరసింహా - మియాపూర్ 4.20PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM	ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
Cinepolis సుధ - శాలిబండ 2.10PM	JP జెపి ఎ/సి - చందానగర్ 1.45,10.40PM

పివిఆర్ యస్2 - వరంగల్ | ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్ | SVC జెమిని - మంచిర్యాల
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్ | ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | SVC వెంకటేశ్వర - గద్వాల్
పివిఆర్ బీవన్ రెడ్డి - ఆర్మూర్ | విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ | మిరజ్ ఎ/సి - రాయచూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట

SANKRANTI BLOCK BUSTER
విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
PRASADS ప్రసాద్ - ఎన్.టి